క్లుప్తంగా...

ఎర్రగడ్డ రైతుబజార్‌లో కూరగాయల ధరలు

సనత్‌నగర్: టమాటా రూ.13, నల్లవంకాయ 18, పొడుగు వంకాయ 18, బెండకాయ 23, పచ్చిమిర్చి 28, బజ్జీమిర్చి 28, క్యాప్సికమ్ 28, పచ్చకాకర 18, పందిరి బీర 18, క్యాబేజీ 13, క్యారెట్ 35, దొండ 18, గుండుబీన్స్ 40, గింజ చిక్కుడు 45, గోకరకాయ 23, కీర 35, దోసకాయ 23, బీట్‌రూట్ 21, ఉల్లిగడ్డ 28, ఆలుగడ్డ 21, చామగడ్డ 35, మొరంగడ్డ 40, కందగడ్డ 45, సొరకాయ 11, పొట్లకాయ 13, అరటికాయ 10, మునగకాయ 3–4, ముల్లంగి 4–6. ఈ ధరలు సోమవారం ఉదయం 9 గంటల వరకు అమలులో ఉంటాయి.

బన్సీలాల్‌పేట్‌లో నేడు మంత్రి పర్యటన

బన్సీలాల్‌పేట్: బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ నేడు పర్యటిస్తారు. డివిజన్‌లో పలు బస్తీల్లో పర్యటించి అక్కడ ఏర్పాటు చేసిన ప్రజాభివృద్ధి పనులను ప్రారంభిస్తారు. భోలక్‌పూర్, న్యూబోయిగూడ తదితర ప్రాంతాల్లో రూ.1.96 కోట్లతో చేపట్టే వివిధ ప్రజాభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తారు.

50 శాతం టికెట్లు బీజేవైఎంకు కేటాయించాలి


దరఖాస్తు అందజేస్తున్న భరత్ ముదిరాజ్

లాలాపేట: త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో 50 శాతం ఎమ్మెల్యే టికెట్లు బీజేవైఎంకు కేటాయించాలని మహంకాళి సికింద్రాబాద్ జిల్లా బీజేవైఎం కల్చరల్ సెల్ కన్వీనర్ భరత్ ముదిరాజ్ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయాల్లో యువతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల పాదయాత్ర

బౌద్ధనగర్: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం బౌద్ధనగర్, వారాసీగూడ, సీతాఫల్‌మండి, చిలకలగూడ తదితర ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజల పోరాటాలు, యువకుల త్యాగాలతో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణా ఆకాంక్షలకు విరుద్ధంగా కేసీఆర్ పాలన చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అనిల్‌కుమార్, జయరాజ్, మహేందర్, సతీష్, లడ్డు, మహేష్, కిరణ్ మాజీ కార్పొరేటర్ ఆదం ఉమాదేవి పాల్గొన్నారు.

రోగి సహాయకులకు అన్నదానం


రోగి సహాయకులకు ఆహార ప్యాకెట్లు అందిస్తున్న రిజ్వానా

గాంధీఆస్పత్రి: సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి ప్రాంగణంలో రోగి సహాయకులకు నజ్రీన్ మినిస్ట్రీస్ ప్రతినిధులు ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మినిస్ట్రీ ఫౌండర్ రిజ్వానా నేతృత్వంలో సుమారు 300 మందికి ఆహార ప్యాకెట్లను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత 13 ఏళ్లుగా పలు సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, నిరుపేద రోగులకు అత్యుత్తమ వైద్యసేవలు అందిస్తున్న గాంధీ ఆస్పత్రి వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్రాలతో పాటు నగరం నలుమూలల నుంచి వేలాది మంది మెరుగైన వైద్య సేవల కోసం గాంధీ ఆస్పత్రికి వస్తారని, రోగులతోపాటు వచ్చే నిరుపేద రోగి సహాయకులకు తనవంతు సాయంగా ఆహార పదార్థాలు అందిస్తున్నామన్నారు. రిజ్వానా అందిస్తున్న సేవలను పలువురు అభినందించారు.

తార్నాకలో జోరు వాన



లాలాపేట: నగరంలో ఆదివారం సాయంత్రం కురిసిన జోరు వానకు రోడ్లన్నీ జలమయమయ్యాయి. పాదచారులు, వాహనదారులు, ఫుట్‌పాత్ వ్యాపారులు నానా ఇబ్బందులకు గురయ్యారు. తార్నాక, లాలాపేట తదితర ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాల్లోని రోడ్లపై నీరు నిలిచింది. డ్రైనేజీలు, నాలాలు పొంగి పొర్లాయి. తార్నాక, లాలాపేట ప్రధాన రహదారిలో ట్రాఫిక్ జాం ఏర్పడింది.

ప్రజాభిమానమే గెలిపిస్తోంది

- యువత ఆకాంక్షలు నెరవేర్చడమే లక్ష్యం
- జీహెచ్‌ఎంసీలో విలీనంతో మిలటరీ ఆంక్షల నుంచి విముక్తి
- కంటోన్మెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి లాస్య నందిత

కంటోన్మెంట్: ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశిస్సులు, దివంగత నేత తన తండ్రి సాయన్న దీవెనలు నియోజకవర్గ ప్రజల ఆదరాభిమానాలతో కంటోన్మెంట్‌లో మరోసారి గులాబీ జెండా ఎగురవేస్తానని బీఆర్‌ఎస్ అభ్యర్థి లాస్య నందిత దీమా వ్యక్తం చేశారు. తనను అభ్యర్థిగా ప్రకటించగా, స్థానిక నేతల సమన్వయం కోసం ప్రతీరోజూ నేతలను కలుస్తున్నానని బీఆర్‌ఎస్ టికెట్ ఆశించిన వారిని సైతం కలిసి మద్దతు కోరుతున్నానని వెల్లడించారు. త్వరలోనే క్షేత్రస్థాయి పర్యటనలతో పూర్తిస్థాయిలో ప్రచారం ప్రారంభిస్తానని అన్నారు. 1994 నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన తన తండ్రి సాయన్న అడుగుజాడల్లోనే నడుస్తూ నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడతానని లాస్య తెలిపారు. బీఆర్‌ఎస్ అభ్యర్థిగా ఎంపికయ్యాక తొలిసారిగా ఆమె సాక్షితో ముచ్చటించారు.

విమర్శకులనూ మెప్పిస్తా..

కంటోన్మెంట్ టికెట్ ఆశించి భంగపడిన సొంత పార్టీ నేతలను కలి పేసుకుంటూ ప్రత్యర్థి పార్టీల్లోని విమర్శకులనూ మెప్పించేందుకు యత్నిస్తా. అజాత శత్రువుగా సాయన్నకు ఉన్న పేరును ఆయన వారసురాలిగా కొనసాగించేందుకు శాయశక్తులా పనిచేస్తా.



యువత ఆకాంక్షలు నెరవేరుస్తా

బీటెక్ కంప్యూటర్ సైన్స్ చదివిన వ్యక్తిగా స్థానిక యువతకు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అందజేసేందుకు ప్రత్యేక శిక్షణ కేంద్రాలతో పాటు ఉపాధి కల్పనకు ప్రయత్నం చేస్తాం. ప్రభుత్వ సహకారంతో నియోజకవర్గ వ్యాప్తంగా శిక్షణ, ఉపాధి కల్పన కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తా.

దాహార్తిని తీర్చారు..

మిలటరీ అజమాయిషీలో పాలన సాగే కంటోన్మెంట్‌లో రాష్ట్ర ప్రభుత్వ పాత్ర చాలా పరిమితంగా ఉంటుంది. అయినప్పటికీ ఎమ్మెల్యేగా సాయన్న ప్రతి కాలనీ, బస్తీల్లో బోర్‌వెల్స్‌తో పాటు వందకు పైగా కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం చేయించారు. కంటోన్మెంట్‌లో సాయన్న శిలాఫలకం లేని నివాస ప్రాంతం లేదంటే అతిశయోక్తి కాదు.

విలీనం నాన్న కల..

కంటోన్మెంట్ ప్రాంతాన్ని జీహెచ్‌ఎంసీలో విలీనం చేయాల్సిందిగా 1998లోనే దివంగత నేత సాయన్న ఎంతగానో ప్రయత్నించారు. ఏకంగా కేంద్ర రక్షణ మంత్రిని ఒప్పించినప్పటికీ స్థానిక బోర్డు సభ్యులు మద్దతు కొరవడంతో ఆగిపోయింది. తాజాగా మళ్లీ విలీనం తెరపైకి రావడం సంతోషంగా ఉంది. ఈ మేరకు సాయన్న ప్రయత్నాలను ముందుకు సాగిస్తూ విలీనం కల నెరవేరేలా చూస్తా. తద్వారా నియోజకవర్గ ప్రజలకు మిలటరీ ఆంక్షల నుంచి విముక్తి కలుగుతోంది.

రాజకీయాలు కొత్తకాదు..

రాజకీయంగా సాయన్న వారసురాలినే అయినప్పటికీ ప్రస్తుత రాజకీయాలకు మాత్రం కొత్త కాదు. 2016లోనే కార్పొరేటర్‌గా ఆరంగేట్రం చేసి, ప్రజా సమస్యల పరిష్కారంలో సొంతంగా అనుభవం సాధించా. ఇక చిన్న నాటినుంచి తండ్రి సాయన్న పనిలో కొన్ని సార్లు ప్రత్యక్షంగా, మరి కొన్ని సార్లు పరోక్షంగా నిమగ్నం కావడం వల్ల అనేక అంశాలపై అవగాహన ఏర్పడింది. ముఖ్యంగా మిలటరీ పాలనలో ఉండే కంటోన్మెంట్‌లో సమస్యల పరిష్కారం కత్తిమీద సాములాంటిదే.

చంద్రబాబు రిమాండ్‌పై సంబరాలు


బాణాసంచా కాలుస్తున్న వెల్లాల రామ్మోహన్

సనత్‌నగర్: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుకు రిమాండ్ విధిస్తూ ఆంధ్రప్రదేశ్ ఏసీబీ కోర్టు తీర్పు వెలువరించిన నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత వెల్లాల రామ్మోహన్ హర్షం ప్రకటించారు. అవినీతి చక్రవర్తి జైలుకు వెళ్తున్నాడంటూ బాణాసంచా కాల్చి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వెల్లాల రామ్మోహన్ మాట్లాడుతూ.. చంద్రబాబునాయుడు వ్యవస్థలను మేనేజ్ చేస్తూ ఇంతవరకు అవినీతిని కప్పి పుచ్చుకున్నారని రిమాండ్‌తో ఆయన అవినీతి పుట్ట బహిర్గతమవుతుందన్నారు.

ఉన్నత విద్యకు పేదరికం అడ్డు కాకూడదు


విద్యార్థులతో జేసీఐ ప్రతినిధులు, కార్పొరేటర్ దీపిక

రాంగోపాల్‌పేట్: ఉన్నత విద్యను అభ్యసించేందుకు విద్యార్థులకు పేదరికం అడ్డు కాకూడదని మోండా మార్కెట్ కార్పొరేటర్ కొంతం దీపిక అన్నారు. ఆదివారం జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ సికింద్రాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో మారేడుపల్లిలోని మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో తిరుమలగిరి, సికింద్రాబాద్, మారేడుపల్లి మండలాల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివి 10వ తరగతిలో 8 జీపీఏ కన్నా ఎక్కువ సాధించిన 105 మంది విద్యార్థులకు రూ.3వేల నగదు బహుమతిని అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎంతో మంది పేద విద్యార్థులకు సహాయం అందించేందుకు ముందుకు వస్తున్నారని విద్యార్థులు కేవలం విద్యపై దృష్టిని కేంద్రీకరించి ముందుకెళ్లాలన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ.. తమ సంస్థ రక్తదానం, అనాథ ఆశ్రమాలకు కిరాణ సామగ్రి అందించడం, నీటి కొరత ఉన్న చోట్ల ఆర్‌వో ప్లాంటు ఏర్పాటు, అల్వాల్ స్కూల్‌లో డిజిటల్ క్లాస్ రూమ్ నిర్మాణాలు చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జేసీఐ ప్రతినిధులు సుదీందర్‌రాజు, ఉప్పల రాజేశ్వర్‌రావు, విధి గుప్తా, శిరీష్, భవేష్ కుమార్, సందీప్, కౌశిక్, నవీన్, నాగశ్రీధర్, భాస్కర్ గుప్తా పాల్గొన్నారు.

పండుగలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ జైపాల్‌రెడ్డి

బౌద్ధనగర్: పండుగలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని చిలకలగూడ ఏసీపీ జైపాల్‌రెడ్డి సూచించారు. గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం వారాసీగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వాహకులతో పోలీసులు సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. గణపతులను ఏర్పాటు చేసే నిర్వాహకులు పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. విద్యుత్ దీపాల ఏర్పాటు, చెట్ల కొమ్మల తొలగింపు అంశాల గురించి నిర్వాహకులు ఆయన దృష్టికి తీసుకుని రాగా సంబంధిత అధికారులకు సమాచారం అందిస్తామని సూచించారు. అలాగే మంటపాలను ఏర్పాటు చేసే పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్‌తో పాటు చుట్టు పక్కల ఉండే వారికి ఇబ్బందులు లేకుండా చూడాలని, నిమజ్జనానికి జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నీటి కొలనులను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ శంకర్, ఎస్‌ఐలు సుధాకర్, సునిత, ప్రకాష్‌రెడ్డి, ఎండీ అబ్దుల్ పాల్గొన్నారు.

'డబుల్' ఇళ్లకు వినతి


డిప్యూటీ మేయర్‌ను కలిసి కార్మికులు

లాలాపేట: తమకు డబుల్ బెడ్రూమ్‌లు అందేలా చొరవ చూపాలని పలువురు స్వచ్ఛ ఆటో రిక్షా కార్మికులు ఆదివారం డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డిని కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. ఈ సమస్యను మున్సిపల్ మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి అర్హులకు డబుల్ ఇళ్లు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి


మాట్లాడుతున్న తలసాని సాయికిరణ్ యాదవ్

రాంగోపాల్‌పేట్: రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా చూడాలని బీఆర్‌ఎస్ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌చార్జి తలసాని సాయికిరణ్ యాదవ్ సూచించారు. ఆదివారం పీవీ మార్గ్‌లోని థ్రిల్‌సిటీలో ఓటరు నమోదు, నూతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగం అనే అంశంపై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గతంలో కొత్తగా ఓటర్ల నమోదు, బూత్‌ల మార్పిడి అనేది చాలా ఇబ్బందిగా ఉండేదని కానీ ఇప్పుడు సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడంతో చాలా సులభమైందన్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా కొత్తగా ఓటరు నమోదు, నియోజకవర్గాల మార్పిడి తదితర అంశాలన్ని ఇందులోకి వచ్చాయన్నారు. ఈ నెల 19వ తేదీలోపు కొత్తగా ఓటరు నమోదు చేసుకోవచ్చని, పోలింగ్ బూత్‌లను మార్చుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు హేమలత, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, అత్తిలి అరుణగౌడ్, ఆకుల రూప, ఉప్పల తరుణి, నాయకులు అకుల హరికృష్ణ, శ్రీనివాస్‌గౌడ కొలన్ బాల్‌రెడ్డి, వెంకటేష్, హన్మంతరావు, తలసాని స్కైలాబ్, పీఎల్ శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, అశోక్ యాదవ్ పాల్గొన్నారు.

లాస్యకు మహిళల మద్దతు

రసూల్‌పురా: సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తోందని లాస్య నందిత అన్నారు. ఆదివారం రసూల్‌పురా సీబీఎస్ నగర్‌కు చెందిన పలువురు మహిళలు కార్ఖాన క్యాంపు కార్యాలయంలో లాస్యను కలిసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా లాస్య మాట్లాడుతూ.. దివంగత ఎమ్మెల్యే తన తండ్రి సాయన్నలా తాను కూడా నిరంతరం ప్రజల మధ్య ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. స్వచ్ఛందంగా మహిళలు ముందుకు వచ్చి తనకు మద్దతివ్వడం సంతోషంగా ఉందన్నారు. మహిళల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను వారికి అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాణి, హేమలత, ఎం. రేణుక, లావణ్య, నివేదిత పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ కృషి


ఐవాన్‌వాజ్‌ను సత్కరించిన కోట నీలిమా

సనత్‌నగర్: మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ఆది నుంచీ అండగా ఉంటూ వస్తుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కోట నీలిమా అన్నారు. టీపీసీసీ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నియమితులైన ఐవాన్‌వాజ్‌ను ఆదివారం ఆమె శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కోట నీలిమా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరిగిందన్నారు. ముఖ్యంగా మైనార్టీల అభ్యున్నతికి పాటు పడింది కాంగ్రెస్సే అన్నారు. మళ్లీ పార్టీ పూర్వ వైభవం కోసం నాయకులు, కార్యకర్తలందరూ సమష్టిగా కృషి చేసి అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సీనియర్ నాయకులు అబ్బాస్, షరీఫ్ పాల్గొన్నారు.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరి అదృశ్యం

అడ్డగుట్ట: వేర్వేరు ఘటనల్లో ఇద్దరు అదృశ్యమైన ఘటన తుకారంగేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై దయాకర్ వివరాల ప్రకారం.. తుకారంగేట్ సాయినగర్‌కు చెందిన భరత్ (16) ఓ కళాశాలలో ఇంటర్ చదువుతున్నాడు. శనివారం సాయంత్రం ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్లి ఎంతకీ రాకపోవడంతో తండ్రి బాలరాజు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

మరో ఘటనలో..

సాయినగర్‌కు చెందిన మైనర్ బాలిక (11) ఓ ప్రైవేట్ పాఠశాలలో 6వ తరగతి చదువుతుంది. ఈ నెల 9వ తేదీన సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లిన తిరిగి రాలేదు. తెలిసిన వారు, బంధువులతో ఆరా తీసినా ఫలితం లేకపోవడంతో తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

ఉపాధ్యాయ అవార్డు ప్రదానం


అవార్డు అందుకుంటున్న వెంకటేశ్వర్లు

సనత్‌నగర్: బేగంపేటలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన ప్రొఫెసర్ డాక్టర్ వెంకటేశ్వర్లు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (ఐఆర్‌సీఎస్) హైదరాబాద్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయనను సన్మానించి అవార్డును ప్రదానం చేశారు. బేగంపేట మహిళా కళాశాలలో సంస్కృత భాషా బోధకులు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారిగా వెంకటేశ్వర్లు విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. మరింత స్ఫూర్తితో మున్ముందు మరిన్ని సేవలు అందించనున్నట్లు చెప్పారు.

లగ్జరీ ఫ్యాషన్‌కు హైదరాబాద్ వేదిక



సాక్షి, సిటీబ్యూరో: దేశంలోనే అగ్రశ్రేణి లగ్జరీ కార్ల కలెక్షన్ ఉన్నటువంటి నసీర్ ఖాన్ ఆదివారం బంజారాహిల్స్ రోడ్ 12లోని 'క్లౌడ్ 9 లగ్జరీ యునిసెక్స్ సెలూన్' ప్రారంభోత్సవంలో సందడి చేశారు. ఫ్యాషన్ రంగంలో ప్రఖ్యాతిగాంచిన సిమ్రాన్ షాహ్నీ, జారా ఫర్హాత్ ఖాన్‌ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన క్లౌడ్ 9 సెలూన్‌ను నసీర్ ఖాన్ ప్రారంభించి మాట్లాడుతూ... మారుతున్న కాలానికి అనుగుణంగా నగరంలోని అధునాతన ఫ్యాషన్ ప్రమాణాలు కొనసాగుతున్నాయని అన్నారు. అన్ని రకాల లగ్జరీ సౌందర్య సేవలకు నగరం వేదికగా నిలుస్తుందని, ఈ ప్రమాణాలను నెలకొల్పడంలో ఎల్లప్పుడూ ముందున్నామని సిమ్రాన్ షాహ్నీ, జారా ఫర్హాత్ ఖాన్‌లు పేర్కొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం

పంజగుట్ట: వరంగల్ పాలిటెక్నిక్ కళాశాలలో 1978–81 మధ్య డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ చదివిన వారంతా నాలుగు దశాబ్దాల తరువాత ఆదివారం ఎర్రమంజిల్‌లోని ఓ హోటల్‌లో కలుసుకున్నారు. అందరూ గతాన్ని గుర్తుచేసుకుని భార్యా, పిల్లల వివరాలు అడిగి తెలుసుకుంటూ, బాగోగులు మాట్లాడుకుంటూ ఎంతో ఆనందంగా గడిపారు. వారు చదువుకున్న కాలేజీకి త్వరలోనే వెళ్లి అవసరమైన సాయాన్ని అందించాలని నిర్ణయించుకున్నారు.

రెండు మృతదేహాల స్వాధీనం

రాంగోపాల్‌పేట్: గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని మహంకాళి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. జనరల్ బజార్‌లోని జ్యోతి స్టూడియో వద్ద ఫుట్‌పాత్‌పై గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఉన్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. మృతుడికి సుమారు 45 ఏళ్ల వయస్సు ఉంటుందని ఒంటిపై పింక్ కలర్ చెక్స్ షర్ట్, బ్లాక్ కలర్ ప్యాంట్ ధరించి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు.

'గాంధీ' ప్రాంగణంలో

చిలకలగూడ: గుర్తుతెలియని ఓ మహిళ మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న ఘటన సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో జరిగింది. చిలకలగూడ ఎస్‌ఐ సబిత వివరాల ప్రకారం.. గాంధీ అవుట్‌పేషెంట్ విభాగం సమీపంలో ఆదివారం ఉదయం ఓ మహిళ అపస్మారకస్థితిలో పడిఉన్నట్లు సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి ఎమర్జెన్సీ వార్డులో చేర్పించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించామన్నారు.

చాకలి ఐలమ్మకు నివాళి


చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న మర్రి రాజశేఖర్ రెడ్డి తదితరులు

రసూల్‌పురా: భూస్వాముల వ్యవస్థపై తిరుగుబాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని కంటోన్మెంట్ బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మడ్‌ఫోర్ట్ ధోబీఘాట్ వద్ద రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ వర్ధంతిలో కంటోన్మెంట్ బోర్డు సీఈవో మధుకర్ నాయక్, బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక, బీజేపీ నాయకులు సామల సత్తిరెడ్డి, బోర్డు మాజీ సభ్యులు అనిత ప్రభాకర్ పాల్గొని ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రభుత్వం రజకుల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తోందని పైలట్ ప్రాజెక్టు కింద మడ్‌ఫోర్ట్‌ను ధోబీఘాట్‌గా అభివృద్ధి చేసిందన్నారు. త్వరలోనే తిరుమలగిరిలో మరో ధోబీఘాట్ ఏర్పాటు కానున్నట్లు ఆయన వెల్లడించారు. శ్రీనివాస్, ముప్పిడి మధుకర్, పిడమర్తి రవి, పరశురాం, ఆకుల నాగేష్, కనకరాజు, సత్యనారాయణ, క్రిష్ణ, బీంరావు, సోమయ్య, శ్రీను, శంకర్, రాజయ్య, ఎల్లయ్య రాజు పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి


కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ సభ్యులు, నిరుద్యోగులు

రాంగోపాల్‌పేట్: ఆత్మవిశ్వాసం పట్టుదలతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ప్రొఫెసర్ పట్టాభిరాం సూచించారు. సికింద్రాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో ఇంపాక్ట్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులు ఆదివారంతో ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. ప్రణాళికలు రూపొందించి పట్టుదలతో ముందుకు సాగితే విజయం తథ్యం అన్నారు పాల్గొన్న పద్మశ్రీ గరికపాటి నరసింహారావు ఇంపాక్ట్ సంస్థ చేస్తున్న ఉచిత శిక్షణ తరగతులు, విద్యార్థులకు ఇస్తున్న కౌన్సెలింగ్ పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గంపా నాగేశ్వరరావు, లయన్స్ క్లబ్ సికింద్రాబాద్ ప్యారడైజ్,టీ హోమ్స్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

కేంద్ర నిధులతో కంటోన్మెంట్ అభివృద్ధి

రసూల్‌పురా: కేంద్ర మంత్రిత్వ శాఖ ఆధీనంలోని కంటోన్మెంట్ బోర్డు ప్రజల నుంచి వివిధ రకాల పన్నులు వసూలు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కంటోన్మెంట్ అభివృద్ధికి మాత్రం నిధులు విడుదల చేయడం లేదని బోర్డు నామినేటెడ్ సభ్యులు జే. రామకృష్ణ ఆరోపించారు. ఆదివారం ఏడో వార్డు ఓల్డ్ గాంధీనగర్, న్యూ గాంధీనగర్, ఆషా ఆఫీసర్స్ కాలనీలో మీట్ యువర్ మెంబర్ కార్యక్రమంలో భాగంగా స్థానికులతో సమావేశమై మాట్లాడారు. కోర్టును ఆశ్రయించడంతో ఉచిత మంచినీటి పథకం అమలు, టీపీటీ నిధులను రాష్ట్ర ప్రభుత్వం అందజేసిందన్నారు. కంటోన్మెంట్ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని వచ్చే ఎన్నికల్లో బీజేపీకి పట్టం కట్టాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి విడుదలయ్యే నిధులతో కంటోన్మెంట్‌లో అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు ప్రశాంత్, వాసుదేవన్, కల్నల్ శ్రీనివాస్, కాశీ గణేష్ పాల్గొన్నారు.

ఓయూలో నత్తనడకన నిర్మాణ పనులు


ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ క్యాంపస్‌లో చేపట్టిన వివిధ నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. క్యాంపస్‌లో నిర్మిస్తున్న ఓయూ సెంటినరి పాలన భవనంతో పాటు హాస్టల్ భవనాలు, ఖేలో ఇండియా పథకంలో భాగంగా చేపట్టిన లేడీస్ స్విమ్మింగ్‌పూల్, అథ్లెటిక్ ట్రాక్, సింథటిక్ టెన్నిస్ కోర్టు తదితర నిర్మాణ పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతుంది. గతంలో ఓయూ బిల్డింగ్ డివిజన్ ఆధ్వర్యంలో కొనసాగిన నిర్మాణం పనులను అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి (టీఎస్ఈడబ్ల్యూడీసీ) అప్పగించారు. ఓయూ సూపరింటెండెంట్ ఇంజినీర్(ఎస్ఈ) దేవిదాస్‌ను ఎలాంటి కారణం చూపకుండా ఆరు నెలలు సస్పెండ్ చేసి బిల్డింగ్ డివిజన్‌ను బలహీనపరిచారు. దీంతో నిర్మాణ పనుల పై ఓయూ అధికారుల అజమాయిషీ కొరవడింది. నిర్మాణం పనులు సక్రమంగా కొనసాగించాలని విద్యార్థి నాయకులు డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యే టికెట్‌కు దరఖాస్తు

సనత్‌నగర్: సనత్‌నగర్ నుంచి బీజేపీ టికెట్ తనకు కేటాయించాలంటూ సనత్‌నగర్‌కు చెందిన బీజేవైఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి సునీల్ దరఖాస్తు అందజేశారు. తాను 15 ఏళ్లుగా బీజేపీలో కొనసాగుతూ సేవలు అందించానని, యువతకు రాజకీయంగా మరింతగా అవకాశాలు కల్పిస్తే ఉత్సాహంగా ప్రజాసేవ చేస్తారని తెలిపారు. సనత్‌నగర్ నియోజకవర్గంలో 13 శాతం ఎస్సీ సామాజిక వర్గం ఓటర్లు ఉన్నారని, తనకు టికెట్ కేటాయించడం ద్వారా తన గెలుపు అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు.

సికింద్రాబాద్ నుంచి..

లాలాపేట: త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో సికింద్రాబాద్ అసెంబ్లీ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించాలని మహంకాళి జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి లాలాపేటకు చెందిన సుక్క గణేష్ ముదిరాజ్ దరఖాస్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ.. సికింద్రాబాద్ నుంచి ఎమ్మెల్యేగా పోటీచేసే అవకాశం పార్టీ అధిష్టానం కల్పిస్తే అందరి సహకారంతో గెలుస్తానని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్, ప్రమోద్, భిక్షపతి, అనూష, సరోజ, లక్ష్మీ పాల్గొన్నారు.


దరఖాస్తు అందజేస్తున్న సునీల్


దరఖాస్తు సమర్పిస్తున్న సుక్క గణేష్

క్లుప్తంగా...

నేడు ఆత్మహత్యల నివారణ దినం

రాంగోపాల్‌పేట్: ఈ నెల 10న(ఆదివారం) రోష్ని ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని బొటానికల్ గార్డెన్‌లో ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినం సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సంస్థ డిప్యూటీ డైరెక్టర్ విద్య తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు అవగాహన కల్పించేందుకు నాటికలు ఉంటాయని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. ఆత్మహత్యలు లేని సమాజాన్ని నిర్మించేందుకు రోష్ని గత 25 ఏళ్లుగా అనేక కార్యక్రమాలు, అవగాహన శిబిరాలు నిర్వహిస్తోందన్నారు.

కార్పొరేటర్ పర్యటన

చిలకలగూడ: సీతాఫల్‌మండి డివిజన్ మైలార్‌గడ్డ ప్రాంతంలో శనివారం కార్పొరేటర్ సామల హేమ పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రధాన రహదారితో పాటు అంతర్గత రోడ్లపై వరదనీరు నిల్వకుండా తగిన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. మంచినీటి లోప్రెషర్, వీధిదీపాలు, పారిశుద్ధ్యం తదితర అంశాలపై ఆరా తీశారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న అంతర్గత రహదారులను మరమ్మతు చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టనున్నట్లు తెలిపారు. కార్పొరేటర్ వెంట మురళీ, బాలాజీ, రాజేంద్రసింగ్ ఉన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

రసూల్‌పురా: కంటోన్మెంట్ నియోజకవర్గం బొల్లారం కొత్తబస్తీ విష్ణుభగవాన్ ఆలయ వార్షికోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. శ్రీ గణేష్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ గణేష్ ముఖ్య అతిథిగా హాజరై విష్ణుభగవాన్‌కు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బంగారు వేణుగోపాల్, శ్రీకాంత్, కిరణ్, దుర్గేష్, పల్లవి, అరుణ, ప్రభావతి, భవాని, బన్నీ పాల్గొన్నారు.

ఉద్యోగాల నియామకపు ఉత్తర్వులను జారీ చేయాలి

ఉస్మానియా యూనివర్సిటీ: రాత పరీక్షల ఫలితాలు వెలువడిన పలు పోస్టులకు ఉద్యోగాల నియామకపు ఉత్తర్వులు జారీ చేయాలని ఓయూ విద్యార్థి జేఏసీ నాయకులు ఓరుగంటి కృష్ణ శనివారం డిమాండ్ చేశారు. పోలీసు ఉద్యోగాల భర్తీకి ఉత్తర్వులు జారీ ఇతర ఉద్యోగాల రాత పరీక్షల ఫలితాలను విడుదల చేసి కాల్ లెటర్స్ జారీ చేయాలన్నారు. ఎన్నికలకు ముందుగానే అన్ని ఉద్యోగాలను భర్తీకి చర్యలు తీసుకోవాలన్నారు.

మహోన్నతమైన వ్యక్తి కాళోజీ

లాలాపేట: ప్రజలపక్షంగా ఉద్యమించిన కాళో జీ నారాయణరావు మహోన్నతమైన వ్యక్తి అని డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి అన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాళోజీ చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. తెలంగాణ భాషా సాహిత్యానికి కాళోజీ చేసిన సేవలు మరువ లేనివన్నారు. సామాజిక సమస్యలు, అన్యాయాలను తన రచనల ద్వారా తెలియజేశారని పేర్కొన్నారు.

మ్యాన్‌హోళ్లు తెరిస్తే కేసులు పెడతాం: జెడ్సీ రవికిరణ్

సికింద్రాబాద్: రోడ్డు, కాలనీల్లో ఉన్నటువంటి మ్యాన్‌హోళ్లను తెరిస్తే కేసులు పెడతామని జీహెచ్‌ఎంసీ జోనల్ కమీషనర్ రవి కిరణ్ ఓ ప్రకటనలో హెచ్చరించారు. నార్త్‌జోన్ పరిధిలోని రోడ్లు, కాలనీలలో ఉన్న మ్యాన్‌హోళ్లను కొంతమంది తెరిచి ఉంచడం ద్వారా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా పలువురు మ్యాన్‌హోళ్లు తెరవడంతో అందులో చిన్నారులు, వృద్ధులు పడి చనిపోతున్నారని తెలిపారు. అందువల్ల ఎట్టిపరిస్థితుల్లో మ్యాన్‌హోళ్లను తెరిచి పెట్టొదన్నారు. నిబంధనలు ఉల్లంఘించి ఎవరైనా మ్యాన్‌హోళ్లు తెరిచి పెడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. **ఇబ్బందులు తలెత్తితే టోల్ ఫ్రీ నెం. 15513, 040-21111111లను సంప్రదించాలన్నారు.**

వాంబే గృహాల పరిశీలన

సనత్‌నగర్: బేగంపేట పాటిగడ్డ ఎన్‌బీటీనగర్‌లోని శిథిలావస్థకు చేరిన వాంబే గృహాలను పునరుద్ధరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ మహేశ్వరిశ్రీహరి అన్నారు. మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆదేశాల మేరకు పాటిగడ్డ వాంబే గృహాలను శనివారం ఆమె సందర్శించి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 850 వాంబే గృహాల్లో చాలా వరకు శిథిలావస్థకు చేరాయని, వర్షాల వల్ల మరింత ఇబ్బందికరంగా మారాయన్నారు. ఇక్కడి ఇళ్ల గురించి మంత్రి దృష్టికి తీసుకెళ్తానన్నారు. కార్పొరేటర్ వెంట శ్రీహరి, శేఖర్‌ముదిరాజ్, అఖిల్ అహ్మద్ పాల్గొన్నారు.

వరల్డ్ రైల్వే టెన్నిస్ పోటీలకు సిద్ధార్థ్ ఎంపిక



బన్సీలాల్‌పేట్: నియోజకవర్గంలోని బండిమెట్‌కు చెందిన పొన్నాల సిద్ధార్థ్ ఈ నెల 18 నుంచి 25 వరకు వరల్డ్ రైల్వే ఆధ్వర్యంలో జరిగే టెన్నిస్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా వెస్ట్‌మారేడ్‌పల్లిలోని మంత్రి నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలువగా సిద్ధార్థ్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు. మంత్రిని కలిసి వారిలో సాయిమహేశ్వర్, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

ఏసీపీ జైపాల్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ జైపాల్‌రెడ్డి

అడ్డగుట్ట: గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని చిలకలగూడ ఏసీపీ జైపాల్ రెడ్డి సూచించారు. శనివారం లాలాగూడ పోలీస్‌స్టేషన్ ఆవరణలో గణేష్ మండప నిర్వాహకులతో సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ జైపాల్ రెడ్డి, లాలాగూడ సీఐ మధులత మాట్లాడారు. వినాయక చవితిని పురస్కరించుకొని గణపతులను ప్రతిష్ఠించే వారు పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు. అదే విధంగా 12 ఫీట్లకు మించి విగ్రహాలు ఉండకుండా చూసుకోవాలని, ఎత్తైన విగ్రహాల కారణంగా బస్తీల్లో ఊరేగింపు సమయాల్లో ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఎదురయ్యే అవకాశాలు ఉంటాయన్నారు. ముందు జాగ్రత్తగా మండప ప్రాంగణంలో తప్పనిసరిగా ఇసుక, నీళ్లు ఉంచుకోవాలన్నారు. మండప నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్‌ఐలు షాహీద్ పాషా, నాగరాణి, అమర్ సింగ్, థామ్సన్, నాగరాజు, మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం



సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ రవీందర్

రాంగోపాల్‌పేట్: సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా నేరాలు జరుగకుండా చూసుకోవడంతో పాటు నేరాలు జరిగినా నేరస్తులు పట్టుబడే అవకాశం ఉందని మహంకాళి ఏసీపీ రవీందర్ అన్నారు. శనివారం పాట్‌మార్కెట్ జువెలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జైన్ మందిర్‌లో వ్యాపారులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. ఒక్క సీసీ కెమెరా వంద పోలీసులతో సమానమన్నారు. పాట్ మార్కెట్ లాంటి బంగారం షాపులున్న ఈ ప్రాంతంలో తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. వినియోగదారుల ముసుగులో దొంగలు కూడా ప్రవేశించే అవకాశం ఉంటుందని వ్యాపారులు, పనిచేసే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. పనిచేసే సిబ్బంది వివరాలు కూడా పూర్తిగా తెలుసుకుని పనిలో పెట్టుకోవాలని, రాత్రి పూట తప్పనిసరిగా వాచ్‌మెన్ ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, ఎస్సై శ్రీవర్ధన్, అసోసియేషన్ మెంబర్స్ అశోక్ జైన్, సురేష్ జైన్ పాల్గొన్నారు.

ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యంతోనే బస్తీల వెనుకబాటు

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమా



కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కోట నీలిమా

బన్సీలాల్‌పేట్: ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం కారణంగా బస్తీలు వెనుకబాటు తనంతో పేదలు అల్లాడుతున్నారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమా అన్నారు. బన్సీలాల్‌పేట్‌లో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని శనివారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. గతమెంతో ఘన చరిత్ర కలిగిన బన్సీలాల్‌పేట్ పరిసర ప్రాంతాల్లో బస్తీలు ఎంతో వెనుకబడి ఉన్నాయన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు ఏ మాత్రం పెరుగలేదని నిరుపేదలు దయనీయ పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నారని వాపోయారు. బన్సీలాల్‌పేట్ డివిజన్‌లో ఎక్కువగా జీవనం సాగిస్తున్న దళితులు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని ఎస్సీలను పట్టించుకొని అభివృద్ధి చేసిన పాపాన పోలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేదలను పూర్తిగా విస్మరించారని, వారి అభివృద్ధి, జీవన ప్రమాణాల మెరుగు కోసం ఏ మాత్రం కృషి చేయడం లేదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి స్థానికులకు అందుబాటులో ఉండటానికి కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, శ్యామ్, శ్రీహరి, చిరంజీవి, జీఎల్ రమేష్, చంద్రశేఖర్, నస్రీన్‌బేగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ సభ్యుడిగా మర్రి ఆదిత్యరెడ్డి



సనత్‌నగర్: కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ సభ్యుడిగా టీపీసీసీ సభ్యులు, ఎంసీఆర్ఎఫ్ చైర్మన్ మర్రి ఆదిత్యరెడ్డికి అవకాశం దక్కింది. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఆ పార్టీ మేనిఫెస్టో కమిటీని నియమించగా సభ్యునిగా మర్రి ఆదిత్యరెడ్డి పేరును చేర్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహిస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచేలా విధి విధానాలు రూపొందిస్తామన్నారు.

పూర్వవిద్యార్థుల గోల్డెన్ జూబ్లీ మీట్



సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న వీసీ ప్రొ.రవీందర్

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ క్యాంపస్ ఇంజినీరింగ్ కాలేజీలో 50 ఏళ్ల (1973) క్రితం చదివిన పూర్వ విద్యార్థులు గోల్డెన్ జూబ్లీ మీట్ ఉత్సాహంగా జరిగింది. శనివారం కళాశాల అసెంబ్లీ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రిన్సిపల్ ప్రొ.శ్రీరామ్ వెంకటేష్ అధ్యక్షత వహించగా వీసీ ప్రొ.రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కాలేజీ అభివృద్ధిలో భాగస్వాములవుతామని ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. అనంతరం పూర్వవిద్యార్థుల కుటుంబ సభ్యులతో కూడిన ఫొటోల సావనీర్‌ను ఆవిష్కరించారు. 1973 బ్యాచ్ ఇంజినీరింగ్ విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో స్థిరపడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో అలూమ్ని అధ్యక్షులు డాక్టర్ విజయ్‌కుమార్, పీజీ శాస్త్రీ, బుద్ధప్రసాద్, ఎస్.రాఘవచారి, సుధీర్ బాబు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో విఫలం



డ్రైనేజీ సమస్యను పరిశీలించిన మర్రి శశిధర్‌రెడ్డి

బన్సీలాల్‌పేట్: ప్రజా సమస్యల పరిష్కారంలో స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ విఫలమయ్యారని బీజేపీ నాయకులు మర్రి శశిధర్‌రెడ్డి ఆరోపించారు. బన్సీలాల్‌పేట్ డివిజన్ భోలక్‌పూర్‌లో శనివారం బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన పర్యటించారు. డివిజన్‌లోని న్యూబోయిగూడ శ్రీ ఉప్పలమ్మ దేవాలయం నుంచి మేకలమండి ప్రధాన రహదారిలో పొంగిపొర్లుతున్న డ్రైనేజీ మురికినీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోజుల తరబడి నుంచి ఈ రోడ్డు గుండా డ్రైనేజీ పొంగిపొర్లుతూ స్థానిక ప్రజలు అవస్థలు పడుతున్నా పట్టించుకునేనాథుడే కరువయ్యారన్నారు. న్యూబోయిగూడ, మేకలమండి రహదారిలో వర్షపునీటి పైపులైన్‌ను మురుగునీటి పైపులైన్‌లో కలపడంతో నిత్యం డ్రైనేజీ సమస్యల ఉత్పన్నమవుతుందన్నారు. జీహెచ్‌ఎంసీ, జలమండలి అధికారుల మధ్య సమన్వయలోపం కారణంగా తరుచూ సమస్యలు ఉత్పన్నమై ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. అనంతరం జలమండలి డీజీఎంతో ఫోన్‌లో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట సదానంద్, గుంటి సత్యనారాయణ, దేశ్‌పాండే, కుమార్, కిరీటీ, గోపి, నరేష్, పిట్ల శ్రీనివాస్, నర్సింగ్‌రావు, పరమేష్, వంశీ, దయానంద్‌రావు, సందీప్, యూసుఫ్, మోహిన్ పాల్గొన్నారు.



అభినందన

ఉస్మానియా యూనివర్సిటీ ఏసీపీగా ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన సైదయ్యను శనివారం అడవయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ర్యాల రాజేందర్ యాదవ్, సభ్యులు నవీణ్ కుమార్ యాదవ్, సురేష్‌తో కలిసి అభినందనలు తెలిపారు.

–సికింద్రాబాద్

పార్లమెంట్‌లో వర్గీకరణ బిల్లు పెట్టాలి



ఆందోళన చేస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలు

కంటోన్మెంట్: పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టకపోతే మాదిగల విశ్వరూపం చూపిస్తామని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీకిషన్ అన్నారు. మంద కృష్ణ మాదిక పిలుపు మేరకు శ్రీకిషన్ ఆధ్వర్యంలో శనివారం కంటోన్మెంట్‌లో మహాదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీకిషన్ మాట్లాడుతూ.. వర్గీకరణ బిల్లు కోసం అన్ని రాజకీయ పార్టీల మద్దతు కూడగట్టి కేంద్రంపై ఒత్తిడి తెస్తామన్నారు. ఈ నెల 18 నుంచి జరగనున్న ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మంద మధుకర్ మాదిగ, బ్యాగరీ నరసింహ, కాంపల్లి శ్రీకాంత్, విష్ణు మాదిగ, వివేక్, నరసింహ పాల్గొన్నారు.

మర్రికి వినతిపత్రం..

ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేలా బీఆర్‌ఎస్ ఎంపీలు తమవంతు ప్రయత్నం చేసేలా చూడాలని బీఆర్‌ఎస్ మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇన్‌చార్జ్ మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. బీఆర్‌ఎస్ ఎంపీలు పార్లమెంట్‌లో వర్గీకరణ అంశాన్ని ప్రస్తావించడం అభినందనీయమని అదే స్ఫూర్తితో ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు పెట్టేలా చూడాలని కోరారు.

ముగిసిన అంతర్ పాఠశాలల క్రీడా పోటీలు



వాలీబాల్‌లో విజయం సాధించిన కూకట్‌పల్లి డీఏవీ జట్టు

సనత్‌నగర్: హిందూ పబ్లిక్ స్కూల్‌లో రెండు రోజుల పాటు నిర్వహించిన స్వామి వివేకానంద సేవా సమితి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కంజర్ల శంకర్‌యాదవ్ స్మారక అంతర్ పాఠశాలల క్రీడా పోటీలు శనివారంతో ముగిశాయి. బాస్కెట్, వాలీబాల్ పోటీల్లో కూకట్‌పల్లిలోని డీఏవీ పబ్లిక్ స్కూల్, మెరిడియన్ స్కూల్, కొండాపూర్‌లోని చిరెక్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. శనివారం ఉత్కంఠగా జరిగిన బాలుర బాస్కెట్ బాల్ ఫైనల్ పోటీల్లో చిరెక్ స్కూల్ టీమ్, బాలికల బాస్కెట్ బాల్ పోటీల్లో మెరిడియన్ స్కూల్ టీమ్ విజయం సాధించాయి.బాలుర, బాలికల వాలీబాల్ పోటీల్లో కూకట్‌పల్లిలోని డీఏవీ పబ్లిక్ స్కూల్ టీమ్‌లు గెలుపొందాయి. విజేత జట్లు, క్రీడాకారులకు స్వామి వివేకానంద సేవా సమితి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ శ్యాంసుందర్‌గౌడ్, పాఠశాల ప్రిన్సిపాల్ రాధిక, ట్రస్ట్ ప్రతినిధులు చంద్రశేఖర్ గుప్తా, కంజర్ల చంద్రకళాయాదవ్, డాక్టర్ హెచ్‌ఎస్ త్రిపాటి తదితరులు ట్రోఫీ, బహుమతులను అందజేశారు.

ఉన్నత విద్యలో మహిళలది కీలక పాత్ర



అధ్యాపకులను సన్మానిస్తున్న ప్రొ.లింబాద్రి

ఉస్మానియా యూనివర్సిటీ: ఉన్నత విద్య బోధన, పరిశోధనలో మహిళా అధ్యాపకులది కీలక పాత్ర అని రాష్ట్ర ఉన్నత విద్య మండలి చైర్మన్ ప్రొ.లింబాద్రి పేర్కొన్నారు. విద్యానగర్ ఎస్వీఎస్ కాలేజీలో తెలంగాణ టీచర్స్, లెక్చరర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యారంగంలో అధ్యాపకుల సేవలు అభినందనీయమన్నారు. అనంతరం సేవలకు గుర్తింపుగా జర్నలిజం అధ్యాపకులు జి.క్రిష్ణకుమార్, ఇంగ్లిష్ అధ్యాపకురాలు కవిత, రమేష్ ఇతర అధ్యాపకులను సన్మానించారు.

అంధత్వ నివారణకు కృషి



కంటి అద్దాలు అందజేసిన డాక్టర్ రవీందర్ గౌడ్

పద్మారావునగర్: సనత్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో అంధత్వ నివారణకు నిర్మాణాత్మకమైన కృషి చేస్తున్నామని కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రవీందర్ అన్నారు. బన్సీలాల్‌పేట్ డివిజన్ భోలక్‌పూర్‌లో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరీక్ష శిబిరంలో ఆయన పాల్గొని సుమారు 150 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి అద్దాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సనత్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో వందలాది ఉచిత కంటి శిబిరాలు నిర్వహించి ఎంతో మందికి శస్త్రచికిత్సలు చేయడం జరిగిందన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలతో సమాజహితం కోసం పనిచేస్తూ పేదలకు అండగా ఉంటున్నామన్నారు. ప్రజా సేవ చేయడం కోసం తాను కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మధు, కమల్‌రాజ్, రమేష్, పి.బాబు, అనిఫ్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా గ్రాండ్ పేరెంట్స్ డే

అమీర్‌పేట: అమీర్‌పేట ధరంకరం రోడ్డులోని రవీంద్రభారతి స్కూల్లో గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉద్యోగ, వ్యాపార రీత్యా తల్లిదండ్రులు పిల్లలకు దూరంగా ఉంటుండటంతో పిల్లల బాధ్యత గ్రాండ్ పేరెంట్స్‌పై పడిందని స్కూలు డీన్ శ్రీదేవి తెలిపారు. నైతిక విలువలు, కుటుంబ బాధ్యత వంటి అంశాలపై చిన్నారులకు గ్రాండ్ పేరెంట్స్ ఎప్పటికప్పుడు గుర్తు చేస్తూ ఉండటం మంచి పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సరిత, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.



శ్యాంలాల్ బిల్డింగ్‌లో 'చాయ్ పే చర్చా'

సనత్‌నగర్: బీఆర్‌ఎస్ పాలనపై ప్రజలు విసిగిపోయారని, రాష్ట్రంలో రానున్నది బీజేపీ పాలనేనని బీజేపీ మేడ్చల్–మల్కాజిగిరి అర్బన్ జిల్లా అధ్యక్షుడు పన్నాల హరీష్‌రెడ్డి అన్నారు. బేగంపేట డివిజన్‌లోని శ్యాంలాల్ బిల్డింగ్‌లో శనివారం 'చాయ్ పే చర్చా' కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గంగాధర్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో హరీష్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. నరేంద్రమోదీ ప్రభుత్వం హయాంలో దేశం గర్వించదగ్గ స్థాయిలో అభివృద్ధిని సాధించిందన్నారు. రాష్ట్రంలో గత తొమ్మిదేళ్లలో అర్హులైన వారికి రేషన్‌కార్డులు రావడం లేదన్నారు. ఈ సమావేశంలో ముమ్మారెడ్డి, ప్రేమ్‌కుమార్, మంత్రి కళావతి, వంశీ, గంజి వంశీ, శ్రీరామ్, శంకర్, నర్సింహ, శ్రీనివాస్‌రెడ్డి, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఇంటి పెచ్చులూడి గృహిణికి గాయాలు



సుజాతను పరామర్శిస్తున్న శ్రీలత శోభన్‌రెడ్డి

లాలాపేట: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చంద్రబాబునగర్‌లోని వాంబే గృహ సముదాయంలో దేవకుమార్ ఇంటి పైకప్పు పెచ్చులూడిపడి గృహిణి సుజాతకు గాయాలయ్యాయి. సభ్యులంతా నిద్రిస్తుండగా శుక్రవారం అర్ధరాత్రి కుటుంబ పెచ్చులూడి పడటంతో సుజాత ముఖం, చేతికి తీవ్ర గాయాలయ్యాయి. బస్తీ నాయకులు కోళ్ల వెంకటేష్ యాదవ్ స్పందించి వెంటనే గాయపడ్డ మహిళలను మల్కాజిగిరిలోని ఓ ప్రైవేట్ క్లినిక్‌లో చికిత్స నిమిత్తం చేర్పించారు. విషయం తెలుసుకున్న డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి శనివారం ఉదయం వెళ్లి గాయపడ్డ సుజాతను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. భారీ వర్షాల నేపథ్యంలో శిథిలావస్థకు చేరిన ఇళ్లలో ఉండరాదని డిప్యూటీ మేయర్ సూచించారు. బాధిత కుటుంబానికి డబుల్ బెడ్‌రూం ఇల్లు ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు.

బస్తీల్లో నాయకుల పాదయాత్ర

పద్మారావునగర్: బీఆర్‌ఎస్ నాయకులు శనివారం పలు బస్తీల్లో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మాజీ కార్పొరేటర్ అత్తెల్లి అరుణగౌడ్ రాణిగంజ్, విక్టోరియా గంజ్, కస్తూర్బానగర్, గైదిక్ బాగ్, తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను అరుణగౌడ్ దృష్టికి తీసుకెళ్లగా సమస్యలను రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

జాబ్ డ్రైవ్‌కు స్పందన

సనత్‌నగర్: సెయింట్ థెరిస్సా ప్రాంగణంలోని దిశ కార్యాలయంలో శనివారం నిర్వహించిన జాబ్ డ్రైవ్‌కు విశేష స్పందన లభించింది. ఎస్‌ఎం అసోసియేట్స్, సుభగృహ అండ్ కో తదితర సంస్థలకు చెందిన ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించారు. చదివిన దాదాపు 150 మంది విద్యార్థులు ఇంటర్వ్యూలకు హాజరై ఉద్యోగ అవకాశాలను పొందారు. ఈ కార్యక్రమంలో ఆయా సంస్థల హెచ్‌ఆర్‌లు దేవేందర్, జోసఫ్‌లతో పాటు దిశ ప్రతినిధులు ఐవాన్‌వాజ్ పాల్గొన్నారు.

గుర్తు తెలియని వృద్ధుడి మృతి



అడ్డగుట్ట: అనారోగ్యంతో గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందిన ఘటన తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు వివరాల ప్రకారం.. సెయింట్ జాన్స్ చర్చి సమీపంలోని రత్నదీప్ సూపర్ మార్కెట్ వద్ద సుమారు 65 ఏళ్ల వయస్సున్న వృద్ధుడు అపస్మారక స్థితిలో పడి ఉన్నట్లు గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పరిశీలించగా మృతి చెందినట్లు గుర్తించి గాంధీ మార్చురీకి తరలించారు.

ఆహార ప్యాకెట్ల పంపిణీ



ఆహారం ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న మనోజ్‌కుమార్

పద్మారావునగర్: సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం. అనిల్‌కుమార్‌యాదవ్ జన్మదినం సందర్భంగా మనోజ్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం గాంధీ ఆసుపత్రి ఎదుట ఆహారం ప్యాకెట్లు పంపిణీ చేశారు. అంతకు ముందు అనిల్‌కుమార్ యాదవ్ జన్మదినం సందర్భంగా కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చక్రం, చందు, ప్రనత్, సంజయ్, అవినాష్, కార్తీక్ పాల్గొన్నారు.

కమనీయం.. శ్రీనివాసుని కల్యాణం

చిలకలగూడ: సీతాఫల్‌మండి డివిజన్ నామాలగుండు కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీదేవి, భూదేవి సమేత వెంకన్నస్వామి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పుష్పాలు, విద్యుద్దీపాలతో ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్ది, ఉత్సవ విగ్రహాలను పట్టువస్త్రాలతో అలంకరించి, మేళతాళాలు, భాజా భజంత్రీలు, వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ కల్యాణోత్సవాన్ని జరిపించారు. ఆలయ చైర్మన్ నోముల ప్రకాశరావు, ఇందిరాదేవి దంపతులు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. భక్తుల కోరిక మేరకు ప్రతి నెల రెండవ శనివారం స్వామివారి కల్యాణాన్ని జరిపిస్తున్నామని నోముల ప్రకాశరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిట్ల రఘునందన్, పాతకోట వేణు, శ్రీనివాసగౌడ్ పాల్గొన్నారు.

హెచ్‌పీఎస్‌లో భాషా దినోత్సవం



సనత్‌నగర్: బేగంపేటలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో శనివారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు భాషా ఔన్నత్యాన్ని చాటుతూ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ అమృత చంద్రరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు హాజరైన ప్రిన్సిపాల్ స్కంద్ బాలి మాట్లాడుతూ.. మాతృభాషను కాపాడుకోవడం అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌పీఎస్ మిడిల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి, డాక్టర్ సీతా బిస్త్, డాక్టర్ ప్రీత్ కౌర్, పాఠశాల తెలుగు శాఖ అధ్యక్షులు సేనాపతి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆలయాభివృద్ధికి సహకారం అందిస్తా

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

రాంగోపాల్‌పేట్: పెరుమాళ్ వేంకటేశ్వర స్వామి ఆలయాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ హామీ ఇచ్చారు. దేవాలయంలో జరుగుతున్న బాలాలయ కార్యక్రమంలో శనివారం మంత్రి పాల్గొనగా ఆలయ చైర్మన్ నర్సారెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు, ఈవో సత్యమూర్తి సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూజల అనంతరం ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి గురించి మంత్రి అడిగి తెలుసుకున్నారు. దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్‌కుమార్‌తో ఫోన్‌లో మాట్లాడి ఆలయాన్ని సందర్శించి అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రి వెంట వెంకటేష్, నరేందర్‌రెడ్డి, అజయ్, నరేష్, గోవిందన్, నాయకులు

